@netifocusnews @focustv

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

HAPPY NEW YEAR 2025

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | హైదరాబాద్ | ఆదివారం 05, జనవరి 2024 | పేజీలు: 04



## కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు
# మళ్లీ వస్తాయి

- చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలకలో ఓడిపోయాం
- ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయంగా మారింది
- సిఎం చేతకాని తనం బయపడుతోంది
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి4:

**కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్లీ** వస్తాయని ..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికల లో ఓడిపోయాం.. అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి.. పరిపాలన చేతకాకే మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సంబంధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింని తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షల కోట్లు తాము అప్పులు చేస్తే, ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు. తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారు.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన చాతనవడం లేదు.. సాతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులేషన్ కోసం ఎదురు మిగతా 2లో..



## వ్యవసాయ భూములకే
# రైతు భరోసా

రూ.2వేలు పెంచుతూ ఎకరాకు రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం.

భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు సాయం

- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం
- వ్యవసాయేతర భూములకు భరోసా లేదని స్పష్టీకరణ
- జనవరి 26 నుంచి పథకాల అమలుకు నిర్ణయం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సిఎం రేవంత్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి4:

**తెలంగాణలో జనవరి 26 నుంచి** రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహాయించారు. రాళ్లూ,రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తునన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినేట్ మిగతా 2లో..



# సినిమా టికెట్ ధరలు పెంచక తప్పదు

- సినిమా పరిశ్రమ ఖర్చులు పెరుగుతున్నాయి
- పెంచడం వల్ల జిఎస్టీతో ప్రభుత్వానికి ఆదాయం
- సినిమారంగానికి రాజకీయం పులమడం సరికాదు
- సమస్యలపై చర్చకు హీరోలు రావాల్సిన పనిలేదు
- గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డిప్యూటి సిఎం పవన్

రాజమహేంద్రవరం, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి4:

సినిమా టికెట్ ధరలను ప్రభుత్వం ఊరికే పెంచడం లేదని.. దాని వల్ల జీఎస్టీ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అలాగే సినిమా రంగానికి రాజకీయరంగు పులమవద్దని కోరారు. రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో మిగతా 2లో..

## ఓషన్ ఎకానమీ ఓ పెద్ద ఆర్థిక అవకాశం

- నేవీ విన్యాసాల కార్యక్రమంలో చంద్రబాబు 3

## పచ్చిరొట్ట, ఎరువుల
# ప్రోత్సాహకానికి సాయం



- కేంద్రాన్ని కోరిన మంత్రి తుమ్మల

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి4:

పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అన్ని రాష్ట్రాల వ్యవసాయశాఖ మంత్రులతో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల హాజరయ్యారు. 53,617 మెట్రిక్ టన్నుల సోయా సేకరించినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... వచ్చే ఐదేళ్లలో మిగతా 2లో..

## కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల
# సమస్యల పరిష్కారానికి కృషి

- గిరిజన సంక్షేమ శాఖఅధికారులు, సిఆర్టి ఉద్యోగస్తులతో మంత్రి సీతక్క ముఖాముఖి
- చర్చలో పాల్గొన్న సిఆర్టి అన్ని జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి
- ఆమోదమైన డిమాండ్లకు పరిష్కరిస్తాం!
- పాల్గొన్న నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జవహార్ లాల్

➢ వివరాలు 02లో..





# పోలవరంతో భద్రాచలానికి ముప్పు

- ఐఐటి హైదరాబాద్ బృందంతో అధ్యయనం
- బ్రనకచర్లకు అనుమతులు లేవన్న అధికారులు
- అవసరమైతే గోదావరి బోర్డుకు ఫిర్యాదు
- ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

➢ వివరాలు 03లో..

## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

- ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన
- తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు
- సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి

➢ వివరాలు 02లో..

# వ్యవసాయ భూములకే రైతుభరోసా



(మొదటి పేజీ తరువాయి..)

సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్ కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుధీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

## కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 4:

తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ యొక్క సమ్మె విషయంపై తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క మరియు గిరిజన సంక్షేమ శాఖ ఉన్నంత అధికారులు అదేవిధంగా కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ రాష్ట్ర నాయకులు మరియు వివిధ జిల్లాల అధ్యక్షులు మరియు కార్యనిర్వాహణ అధ్యక్షుల తో వారి సమస్యలపై ముఖాముఖి చర్చలకు పిలుపునివ్వడంతో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఆధ్వర్యంలో చర్చలు జరపడం జరిగినది. ఈ చర్చల కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా నుండి జిల్లా అధ్యక్షులు ఎస్ రాజగోపాల్, జిల్లా కార్యనిర్మాణ అధ్యక్షులు జవహర్లాల్ పాల్గొనడం జరిగినది. ఈ ముఖాముఖి చర్చల సమయంలో కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల యొక్క సమస్యను గిరిజన సంక్షేమ శాఖ అధికారులు మరియు క్లుప్తంగా పరిశీలించి వీరి యొక్క సమస్యలు ఏమిటి అని తెలుసుకొని పరిష్కారానికి వీలు కలిగే డిమాండ్లను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అదేవిధంగా కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ అందరూ సమ్మెను విరమింప చేసి గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం పాటుపడే విధంగా కృషి చేయాలని అదేవిధంగా ప్రభుత్వము నుంచి మీకు కావలసిన, అదేవిధంగా రావలసిన అన్ని బెనిఫిట్స్ అందే విధంగా చొరవ తీసుకుంటానని తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా కాంట్రాక్ట్స్ రెసిడెన్షియల్ టీచర్స్ సంఘ నాయకులు మాట్లాడుతూ గత పాలకులు అన్ని డిపార్ట్మెంట్లో 2014 జూన్ రెండు కంటే ముందు పనిచేస్తున్న వారిని రెగ్యులరేషన్ చేసింది కానీ గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న వారిని గుర్తించలేదని తెలంగాణ మంత్రివర్యులు సీతక్కతో వారి ఆవేదనను తెలియజేయడం జరిగినది. తెలంగాణ రాష్ట్రంలో 1804 మంది కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ గా పనిచేస్తున్నామని మా కుటుంబాలందరూ ఈ ఉద్యోగాలపైనే ఆధారపడి జీవిస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా మాకు ఒకటవ తేదీ నాడు జీతాలు ఇచ్చే విధంగా కృషి చేయాలని అరుణా వారందరికీ మినిమం టైమ్స్ కే లు వర్తింపజేసే విధంగా వేణు కలిగించేయాలని తెలియపరచడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల కోసం ఎంతో స్వయంకృషితో పని చేస్తున్న మిమ్మల్ని మీ కష్టాలను గుర్తించి మీ యొక్క సమస్యను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ యొక్క డిమాండ్లను పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా ప్రస్తుతము గిరిజన సంక్షేమ శాఖలో విద్యను అభ్యసిస్తూ విద్యార్థులందరూ బడుగు బలహీన వర్గానికి చెందినవారు మరియు పదవ తరగతి విద్యార్థులు కూడా వారికి వార్షికోవా పరీక్షల సమయము దగ్గర పడటంతో వారి సిలబస్ కంప్లీట్ కావలసినది ఉంది కావున వాళ్లకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే మీరు వెంటనే సమ్మె విరమించి స్కూలుకి పోతారని ఆశిస్తున్నానని చెప్పడంతో కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ సంఘ నాయకులు మంత్రి సీతక్క మాటలను అంగీకరించి సమ్మె నో విరమింప చేసుకుంటాము తెలియజేయడం జరిగినది. అదేవిధంగా టీచర్స్ అందరూ పాఠశాలలకు వెళితేనే న్యాయపరమైన డిమాండ్లు పరిష్కారం అవుతాయని భావిస్తున్నట్లు తెలియజేయడం జరిగినది.

## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి4:

మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వాహకులు సన్మానించారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనినిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.ద

## ఓషన్ ఎకానమీ ఓ పెద్ద ఆర్థిక అవకాశం

విశాఖపట్నం, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి4:

ఓషన్ ఎకానమీ ఓ పెద్ద ఆర్థిక అవకాశమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖ సాగరతీరంలో నిర్వహించిన నేవీ డే ఉత్సవాల్లో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తూర్పు నావికాదళం విశాఖలో ఉండటం అదృష్టంగా భావించాలన్నారు. విశాఖ ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక రాజధాని అన్న సీఎం.. నాలెడ్జ్ హబ్, టూరిజం హబ్‌గా వర్ధిల్లనుందని చెప్పారు. ప్రధాని మోదీ త్వరలోనే రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేస్తారని, త్వరలోనే మెట్రో రైలు కూడా రాబోతోందని తెలిపారు. అద్భుత విన్యాసాలు చేసిన నావికాదళ సిబ్బందికి అభినందనలు తెలిపారు. హుద్ హుద్ తుపాను సమయంలో నేవీ సాయం మరువలేనిదని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఒక్కసారిగా సముద్రతీరంలో యుద్ధ ట్యాంకులు ప్రత్యక్షమయ్యాయి.. అటు గాల్లో చూస్తే రివ్వున దూసుకెళ్తున్న ÷టైర్ జెట్స్. నీటి అడుగు నుంచి దూసుకొస్తున్న జలాంతర్గాములు. ఇదంతా జరిగింది మరెక్కడో కాదు.. మన విశాఖపట్నంలోనే. నేవీ డే ఉత్సవాల్లో భాగంగా ఇదంతా చోటుచేసుకుంది. ఈ వేడుకలకుముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ కూడా హాజరు అయ్యారు.

## తిప్పర్తిలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

నల్లగొండ, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి4:

నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారు. మిర్యాలగూడెం మండలం దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన గందం శ్రీనివాస్ (33) నల్గొండ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తుండగా, అదే వైపు నుంచి వస్తున్న కారు మిర్యాలగూడ వైపు అతివేగంగా వెళతూ వెనుక నుంచి బైక్‌ను ఢీ కొట్టింది. అనంతరం కారు రోడ్డు పక్కన ఉన్న ఒక చెట్టును ఢీ కొట్టి ఆగిపోయింది. కారు నుజ్జునుజ్జు కాగా ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న శ్రీనివాస్ కొద్ది దూరంలో ఎగిరిపడి చనిపోయారు. కారులో ఉన్న మరో మహిళ సైతం కారులో నుంచి ఎగిరి పక్కనే ఉన్న పొలాల్లో పడి స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. కారులోని మరో ఇద్దరికి సీరియస్‌గా ఉండటంతో, చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## చీటింగ్ అంటేనే కాంగ్రెస్ : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి4:

కాంగ్రెస్ అంటేనే చీటింగ్ అని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పునాదులే మోసం మీద నిర్మించబడ్డాయని విమర్శించారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అర్ధ శతాబ్దం పాటు కాంగ్రెస్ పార్టీనే పాలించిందని గుర్తు చేశారు. కానీ పేదలకు చేసిందేమీ లేదని అన్నారు. ప్రతి దినం గడిచేందుకు పేదలు ప్రభుత్వాలపై ఆధారపడుతూనే ఉన్నారన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్లను కూడా కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలో పాటు మైనార్టీలకు అనేక మోసపూరిత హామీలిచ్చిందని, ఈ వర్గాలను ప్రయోజకులుగా తీర్చిదిద్దలేదన్నారు. ప్రతి స్కామ్‌లో కాంగ్రెస్ హస్తం ఉంటుందని ఎద్దేవా చేశారు. అమృత్ గేట్ నుంచి కోల్ గేట్ వరకు అన్ని కుంభకోణాలే. ఈ స్కామ్‌లకు పాల్పడింది అగ్రవర్ణ ధనికులే కాదా అని ప్రశ్నించారు. కుంభకోణాలు చేసేందుకు నిరుపేదలను ఉపయోగించుకున్నారన్నారు. అంబేద్కర్, జగ్జీవన్ రామ్, బీపీ మండల్, పీవీ నరసింహారావు, వీపీ సింగ్, షెల్జా, కాకా కాల్కేకర్‌తో పాటు జస్టిస్ మురళీధర్ రావు లాంటి వారిని మోసం చేసింది కాంగ్రెస్ పార్టీనే.. ఈ జాబితాలో ఇంకా ఎంతో మంది ఉన్నారన్నారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. నేటి బీజేపీని సృష్టించడం వెనుకాల కాంగ్రెస్ పార్టీ నేతలే ఉన్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.

## వామన అవతారంలో భద్రాద్రి రాముడు

భద్రాచలం, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి4: భద్రాచలంలోని రాములవారి ఆయంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సీతారామచంద్ర స్వామివారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఐదో రోజైన శనివారం వామన అవతారంలో సీతారాములు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం మహానివేదన అనంతరం తిరువీధి సేవ నిర్వహించారు. కోలాట నృత్యాలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో స్వామివారిని ఊరేగించారు. ఈ నేపథ్యంలో స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 9న గోదావరిలో తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. జనవరి 10న వైకుంఠ ద్వారం ద్వారా సీతారామచంద్ర స్వామి దర్శనమిస్తారు. దీంతో ఈ నెల 10వ తేదీ వరకు ఆలయంలో నిత్య కల్యాణాలను అధికారులు నిలిపివేశారు. కాగా, నాలుగో రోజైన శుక్రవారం నరసింహావతారంలో రామయ్య దర్శనమిచ్చారు. తొలుత స్వామివారిని ఆలయంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత నిత్యకల్యాణ మండపానికి తీసుకొచ్చారు. అక్కడ పూజాధికాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు స్వామివారికి వేద విన్నపాలు సమర్పించారు.

## సినిమా టికెట్ ధరలు

# పెంచక తప్పదు

(మొదటి పేజీ తరువాయి..)

రూపొందిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'గేమ్ ఛేంజర్' విడుదల సందర్భంగా రాజమహేంద్రవరంలో 'మెగాపవర్ ఈవెంట్'ను చిత్ర బృందం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పవన్‌కల్యాణ్ పలు అంశాలపై మాట్లాడారు. ముఖ్యంగా టికెట్ ధరల పెంపు విషయంలో నెగెటివ్ ప్రచారం జరుగుతోందని అన్నారు. 'టికెట్ ధరల పెంపు అనేది డిమాండ్ అండ్ సప్లయ్ ఆధారంగా ఉంటుంది. దర్శకుడు శంకర్ తీసిన 'జెంటిల్‌మెన్' మూవీని అప్పట్లో నేను బ్లాక్‌లో టికెట్ కొని చూశాను. అలా టికెట్ కొనడం వల్ల ఆ డబ్బు వేరేవాళ్లకు వెళ్తుంది. ప్రభుత్వం టికెట్ ధరలు పెంచడం వల్ల జీఎస్టీ రూపంలో ఆదాయం వస్తుంది. నా సినిమాలకు టికెట్ ధరలు పెంచలేదు. గత ప్రభుత్వం 'భీమ్లానాయక్' టికెట్ ధరలు పెంచకపోగా, తగ్గించింది. కూటమి ప్రభుత్వానికి సినీ నటులు అందరూ మద్దతు తెలపలేదు. అయినా కూడా మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. సినీ పరిశ్రమకు రాజకీయ రంగు పులమడం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని డిప్యూ టి సిఎం అన్నారు. 'టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ అని కాదు. భారతీయ చిత్ర పరిశ్రమ అనేదే మన నినాదం కావాలన్నారు. హాలీవుడ్ పద్ధతులు పాటించకపోయినా 'వుడ్' మాత్రం తీసుకున్నాం. మన జాతి ప్రాముఖ్యతను సినిమాల ద్వారా ప్రపంచానికి చూపించాలి. చిత్ర పరిశ్రమలో క్రమశిక్షణ రావాలి. తెలుగు చలన చిత్ర పరిశ్రమ గురించి మాట్లాడాలంటే సినిమాలు తీసే వాళ్లే మాట్లాడాలి. సినిమాలు తీసే వాళ్లతోనే మేం మాట్లాడుతాం. సినిమా టికెట్ ధరల విషయంలో హీరోలతో పనేంటి నిర్మాతలు రావాలి. లేదా ట్రేడ్ యూనియన్ బాడీలు రావాలి. హీరోలు వచ్చి నమస్కారాలు పెట్టాలనేంత కిందిస్థాయి వ్యక్తు లం కాదు. ఎన్టీఆర్ పాటించిన ఔన్నత్యాన్ని మేం కొనసాగిస్తున్నాం. ఆ యన రాజకీయాలతో సంబంధం లేకుండా తోటి నటులను గౌరవిం చేవారు. సినీ పరిశ్రమపై మా కూటమి ప్రభుత్వానికి గౌరవం ఉంది. సీఎం చంద్రబాబు తెలుగు సినీ పరిశ్రమను ఎప్పుడూ ప్రోత్సహిస్తూనే ఉన్నారు. నిజ జీవితంలో జరగని సంఘటనలు సినిమా ప్రపంచంలో స్ఫూర్తినిస్తాయి. సినిమా మంచి, చెడు రెండింటినీ చూపిస్తుంది. ఏది తీసుకోవాలో ప్రేక్షకుల ఇష్టం. కేవలం డబ్బులు సంపాదించడం కాదు.. విలువలు నేర్పించాలి. తెలుగు చలన చిత్ర పరిశ్రమ సమాజాన్ని ఆలోచింపజేసే బాధ్యతతో సినిమాలు తీయాలని సూచించారు. 'ఆంధ్రప్రదేశ్‌లో బలమైన యువత ఉంది. తెలంగాణ ఫిల్మ్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ అయిన దిల్‌రాజుగారికి ఈ సందర్భంగా ఒక సూచన చేస్తున్నా. ఆంధ్రప్రదేశ్‌ను చిన్నచూపు చూడకండి. తెలుగు చిత్ర పరిశ్రమ అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతంగా ఉండాలి. ఇక్కడ యువతలో ఉన్న శక్తిని వినియోగించుకోండి. రాష్ట్రంలో పలు చోట్ల స్టంట్ స్కూల్స్ పెట్టండి. సినీ పరిశ్రమలో ఉన్న నిపుణులతో యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంచండి. దర్శకులు రాజమౌళి, త్రివిక్రమ్ లాంటి వ్యక్తులను తీసుకొచ్చి స్క్రిప్ట్, స్క్రీన్‌ప్లే తదితర విషయాలపై క్లాస్‌లు తీసుకోమని చెప్పండి. కీరవాణి, తమన్‌లాంటి వాళ్ల ద్వారా సంగీతంపై అవగాహన పెంచండి. స్టూడియోలు పెట్టండి. 24 క్రాఫ్ట్‌లకు సంబంధించిన విషయాలు నేర్పండి. ప్రొడక్షన్ డిజైన్‌కు సంబంధించిన స్కూల్స్ పెట్టండి. నేను టీవీని కూడా ఎప్పుడూ చిన్న చూపులేదు. ఏపీలో పర్యాటకాభివృద్ధికి సహకారం అందించండి' అని పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా తాను ఎంత పెద్ద స్టార్ హీరో అయినా, పొలిటీషియన్ అయినా ఎక్కడినుంచి వచ్చాననే మూలాలు ఎప్పటికీ మర్చిపోనని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

## కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు

# మళ్ళీ వస్తాయి

(మొదటి పేజీ తరువాయి..)

చూస్తున్నారు.. నాలుగు లక్షల పెళ్ళిలు అయ్యాయి గానీ కళ్యాణలక్ష్మీ ఇవ్వలేదని ఆరోపించారు. 7500 రైతుబంధు కాదు.. 75 పైసలు ఇవ్వలేదని తెలిపారు. రైతు ప్రమాణపత్రం కేసీఆర్ హయంలో అడుగలేదు.. రైతుబంధు ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. 12 ధఫాలలో రూ. 80వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులని బదనం చేసే కుట్ర జరుగుతుంది.. రైతులని దొంగలాగా చిత్రికరించే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నాడని.. సీఎం అంటే కట్టింగ్ సీఎం అయ్యారని విమర్శించారు. మరోవైపు.. కాళేశ్వరంని బదనం చేశారు.. మేడిగడ్డకి పర్రె పడడం కాదు.. రేవంత్ రెడ్డి బుర్రకి పర్రె పడ్డదని దుయ్యబట్టారు. కాళేశ్వరం పగుళ్ళు కాంగ్రెస్ కుట్రనేనని తెలిపారు. కోటిన్నర ఎకరాలకి నీళ్ళు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టే కాళేశ్వరంని బాగు చేయడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి సాయం

(మొదటి పేజీ తరువాయి..)

4లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ విస్తరణ చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని అన్నారు. పసుపు, మిర్చి పంటకు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. రైతులకు పరిహారం చెల్లించేలా విత్తన చట్టసవరణ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. కాగా తెలంగాణ కేబినెట్ సమావేశం శనివారం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ అయింది. రైతుభరోసా విధివిధానాలను కేబినెట్ ఖరారు చేసింది. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు.

## సీఎం చెంపలేసుకొని క్షమాపణ చెప్పాలి : కేటీఆర్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి4:

అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి లాంటి వారికి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఏం తెలుసునని, కాళేశ్వరం గురించి అవాక్కులు, చవాక్కులు మాట్లాడినందుకు తెలంగాణ ప్రజలకు చెంపలేసుకొని క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల నీటి తరలింపునకు జలమండలి ఆమోదం తెలిపింది. ఈ ఆమోదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.

# పోలవరంతో భద్రాచాలనికి ముప్పు

- ఐఐటి హైదరాబాద్ బృందంతో అధ్యయనం
- బనకచర్లకు అనుమతులు లేవన్న అధికారులు
- అవసరమైతే గోదావరి బోర్డుకు ఫిర్యాదు
- ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి4

పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపైనా ఈ బృందం అధ్యయనం చేయనుంది. 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని.. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలని, అవసరమైతే గోదావరి బోర్డు, కేంద్ర జలశక్తిశాఖకు లేఖలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని తెలిపారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు.




# హైడ్రా మరో కీలక నిర్ణయం

- సమస్యలు పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి4

హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఎల్లుండి (జనవరి 6) నుంచి హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలిసారిగా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదు స్వీకరించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఫిర్యాదులను హైడ్రా చీఫ్ స్వీకరిం చనున్నారు. అలాగే వారం రోజుల్లో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రా నుంది. హైడ్రా పీఎస్ ఏర్పాటుపై రేపు (ఆదివారం) అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను 10 రోజుల్లోపు పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. న్యాయ వివాదాలు



లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా మరో ముందడుగు వేసింది. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించేందుకు హైడ్ర గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఇకపై హైడ్రా గ్రీవెన్స్ ప్రతీ సోమవారం ఉండనున్నట్లు సమాచారం. దీంతో పాటు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హైడ్రా పోలీస్‌స్టేషన్ కూడా సంక్రాంతికి ప్రారంభం కా నుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఇకపై హైడ్రాకు సంబంధించిన కార్యకలాపాలు పూర్తిగా కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా నిర్వహించేందుకు వీలుగా హైడ్రా కమిషన్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా సేవలను అందుబాటులో ఉంచనున్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రా గ్రీవెన్స్‌కు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు అన్ని శాఖల అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొననున్నారు. బుద్ధభవన్‌లో జరుగనున్న ఈ గ్రీవెన్స్‌లో ముఖ్యంగా నాలాలు, చెరువులు, ఇతర ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులు ఏవి వచ్చినా సరే న్యాయపరంగా ఇబ్బందులు కాకుంగా వారం నుంచి పది రోజుల్లోపు ఫిర్యాదుదారులు ఇచ్చిన కంప్లైంట్‌లను క్లియర్ చేసే విధంగా హైడ్రా ఓ ప్రణాళికను రూపొందించినట్లు తెలుస్తోంది. గత నెలలోనే హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభంకావాల్సి ఉంది. కొంత ఆలస్యమైనప్పటికీ కూడా హైడ్రా గ్రీవెన్స్‌తో పాటు హైడ్రా పోలీస్‌స్టేషన్ అందుబాటులోకి రానుంది. డీఎస్పీ స్థాయి అధికారి, ఎస్పీ స్థాయి అధికారితో పాటు సీఐలు, ఎస్ఐలు కూడా హైడ్రా పోలీస్ స్టేషన్‌లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండనున్నారు. చెరువుల ఆక్రమణలు, నాలాల కబ్జాలు, కుంటల కబ్జాలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణమే పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఐదువేలకు పైగా ఫిర్యాదు వచ్చాయి. ఇందులో అత్యధికంగా నగర శివారుల ప్రాంతాలైన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల నుంచి ఎక్కువగా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు సంబంధించి స్థానిక ఎమ్మార్వోలు, రెవెన్యూ సిబ్బంది గ్రీవెన్స్‌లో పాల్గొనే అవకాశం ఉంది. వారు హాజరుకానిపక్షంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమాచారం ఇవ్వనున్నారు. మరోవైపు ఆక్రమణలపై హైడ్రా మరింత దూకుడుగా ముందుకు పోతోంది. ఇటీవల కాలంలో ఖాజాగూడ, మల్కాజ్‌గిరిలో ఆక్రమణలను హైడ్రా కూల్చివేసింది. హైడ్రా వద్దకు వస్తే తప్పకుండా సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఫిర్యాదుదారుడు అనుకోవాలనే ఉద్దేశంతో హైడ్రా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది.



# ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిఆర్ఎస్ కుట్రలు

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి4

ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు బిఆర్ఎస్ చేసిందని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరి విషయంలో సిఎం రేవంత్ ఉదారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తానైతే క్షమించే వాడిని కాదన్నారు. ర్గ÷తు భరోసా పథకం ప్రారం భించడంలో తమ ప్రభుత్వం నిబద్ధత చూపుతుంటే, కేటీఆర్ తన స్థాయిని దిగజార్చి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సౌ మ్యంగా వ్యవహరిస్తున్నారని, ఆ స్థానంలో తాను ఉంటే వారిని క్షమించేవాడిని కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయ వ్యవస్థలో బీఆర్ఎస్ కుట్రలు జరిగినట్లు కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలను కూలగొట్టి, అధికారాన్ని సుస్థి రం చేసుకోవడంలో బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్ అమలు చేసినట్లు ఆరోపించారు. తన ప్రభుత్వానికి పచ్చ జెండా చూపిన ప్రజలు ఇప్పుడు ఆ కుట్రలపై ప్రశ్నిస్తారని రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సంచలన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీ య వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్ పై చేసిన ఈ ఆరోపణలకు ప్రతిస్పందన ఎలా ఉంటుందనేది చూడాల్సి ఉంది. తెలంగాణ రాజకీయాల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం కక్షసాధింపుల రాజకీయాలకు దూరంగా ఉంటుందని స్పష్టం చేశారు. కానీ గతంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పక్షపాత చర్యలకు పాల్పడి, ప్రతిపక్షాలను పూర్తిగా క్షీణింపజేసే కుట్రలకు తెరతీ సిందని ఆరోపించారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను ప్రలోభాలపాలుచేసి తమ పార్టీలోకి చేరుస్తూ ప్రజాస్వామ్య విలువలను తుంగతీసిందని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారని, వారికి ప్రజలు సమాధానం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న కాలంలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్ తోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి జైలు పాలవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో పేలుడు

- ఒకరి మృతి..మరొకరి పరిస్థితి విషమం
- మృతుడు బచ్చన్నపేటకు చెందిన కనకయ్యగా గుర్తింపు
- ఘటనాస్థలిని సందర్శించిన విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట,నేటి ఫోకస్ న్యూస్ జనవరి4

యాదగిరిగుట్ట మండలంలోని ఓ పరిశ్రమలో పేలుడు సంభవించి ఒకరు మృతి చెందారు. పెద్దకందుకూరులోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో ఈ పేలుడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన కనకయ్య అనే కార్మికుడు మృతి చెందాడు. మరో ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మొగిలిపాక ప్రకాష్ పరిస్థితి విషమంగా ఉంది. దీంతో ఆయన్ను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. యాజమాన్యం ఎమర్జెన్సీ సైరన్‌తో కార్మికులను అప్రమత్తం చేసింది. పలువురు క్షతగాత్రులను హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుప్రతులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరిశీలించారు. ప్రమాదం గురించి పోలీసులను అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం చర్యలు చేపట్టడం లేదని మండిపడ్డారు. గత మూడేళ్ల వ్యవధిలో ఐదుగురు కార్మికులు చనిపోయారని.. కార్మికుల ప్రాణాలు పణంగా పెట్టి కంపెనీలు ధనార్జన చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెయ్యి మంది ఉద్యోగులు ఉన్న కంపెనీలో అంబులెన్స్ కూడా లేదన్నారు. ప్రమాదాల నివారణపై యాజమాన్యంతో చర్చిస్తామని చెప్పారు. ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# మహిళల ఆర్థిక బలోపేతానికి సిఎం కృషి

- వ్యాపారాలకు వీలుగా వడ్డీలేని రుణాలు
- మంత్రి సీతక్క వెల్లడి

రంగారెడ్డి,నేటి ఫోకస్ న్యూస్ జనవరి4

సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని నిశ్చయించుకున్నారని మంత్రి సీతక్క తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత మహిళల అభ్యున్నతికి ఆలోచిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు. మహిళా సంఘాలకు 19 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో మంత్రి సీతక్క పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ. 35 కోట్లతో పలు రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. మహిళ సాధికరితకు రూ. 80 కోట్ల నిధులు మంజూరు చేశారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఉన్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలు ఎదుగుతుంటే బీఆర్ఎస్ నాయకులు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారని దుయ్యబట్టారు.



ఒక్క చీర ఇచ్చి వందల సార్లు చెప్పుకున్న ఘనత బీఆర్ఎస్ పార్టీ నాయకులది అని ఆరోపించారు. రైతులకు 21 వేల కోట్లు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో గుట్టలకు, రోడ్లకు రైతు బంధు ఇచ్చారు.. బీఆర్ఎస్ చేసిన అప్పుల వల్ల ప్రభుత్వం పై 24 వేల కోట్లు భారం పడిందని అన్నారు. మరోవైపు.. కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలపై బురద జల్లుతున్నరన్నారు. మహిళలు తలుచుకుంటే ఇంటినే కాదు, సమాజాన్ని, దేశాన్ని సైతం ఏలగలరని మంత్రి సీతక్క తెలిపారు.

# చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి

## ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి4

చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.





# శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానం అత్యవసరంగా ల్యాండింగ్

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి4

శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానం అత్యవసరంగా దిగింది. ముంబై నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. గుర్తించిన పైలట్ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ఏటీసీ అనుమతి కోరారు. ఎమర్జెన్సీ తీవ్రతను గుర్తించిన ఏటీసీ అధికారులు అత్యవసర ల్యాండింగ్‌కు అనుమతిచ్చారు. దీంతో విమానం సేఫ్‌గా ల్యాండవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. విమానంలో సిబ్బందితోపాటు 144 మంది ప్రయాణిస్తున్నారు. గత నెల 21న శంషాబాద్ విమానాశ్రయంలో ఎయిర్ ఇండియా విమానం అత్యవసరంగా ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. చెన్నై నుంచి పుణె వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన విమానం శంషాబాద్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. దట్టమైన పొగమంచు కారణంగా వాతావరణం అనుకూలించకపోవడంతో విమానం సుమారు మూడు గంటల పాటు ఆకాశంలోనే చక్కర్లు కొట్టింది. అనంతరం విమానాన్ని పైలట్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానంలో 180 మంది ప్రయాణిస్తున్నారు.

# ప్రజాప్రతినిధుల క్వార్టర్లకు నోటీసులు

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి4

ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న ప్రజాప్రతినిధులకు తెలంగాణ అసెంబ్లీ అధికారులు నోటీసులు ఇచ్చారు. క్వార్టర్స్ ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు హైదర్‌గూడలోని కొత్త క్వార్టర్స్ కేటాయిస్తామని అధికారులు వెల్లడించారు. ఇప్పుడున్న క్వార్టర్స్ ప్రాంతంలో కాన్‌స్టిట్యూషనల్ క్లబ్ నిర్మించబోతున్నట్లు, అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీ అంజనీ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా అన్ని క్వార్టర్స్‌కు నోటీసులు ఇచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు క్వార్టర్స్‌లో ఉన్న పలు షాపులకు సైతం అధికారులు నోటీసులు జారీ చేశారు.



# నాంపల్లి కోర్టుకు హాజరైన అల్లు అర్జున్

## ష్యూరిటీలపై సంతకం చేసిన బన్నీ

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి4

బెయిల్ మంజూరు కావడంతో హీరో అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరయి పూచీకత్తు సమర్పించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ఏ11గా ఉన్న అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. దీంతో పూచీకత్తు సమర్పించేందుకు, మేజిస్ట్రేట్ ముందు కొన్ని పత్రాలపై సంతకాలు చేసేందుకు అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. రెండు షూరిటీలను, వ్యక్తిగతంగా బాండ్ ను బన్నీ సమర్పించారు. అల్లు అర్జున్ పర్సనల్ మేనేజర్ మరొక షూరిటీ ఇచ్చారు. అల్లు అర్జున్ వెంట ఆయన మావయ్య చంద్రశేఖర్ రెడ్డి, ఉన్నారు. ఇప్పటికే సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా.. ఆయనకు తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈలోపు రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టును అల్లు అర్జున్ ఆశ్రయించారు. ఓవైపు పోలీసుల తరపు న్యాయవాదులు అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని కోరారు. బన్ని తరపు న్యాయవాదులు మాత్రం బెయిల్ కోసం గట్టిగా వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం చివరకు అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేసింది. దీంతో షూరిటీస్ సమర్పించేందుకు అల్లు అర్జున్ కోర్టుకు చేరుకున్నారు. ఇప్పటికే సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా.. ఆయనకు తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.



# కేటీఆర్ పైన పెట్టిన కేసు దేశంలోనే చెత్త కేసు

## ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి4

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ పైన పెట్టిన కేసు దేశంలోనే చెత్త కేసు అని ఆరోపించారు. ఆ కేసులో ఒక్క పైసా అవినీతి కూడా జరగలేదన్నారు. ఏసీబీ కేసు నమోదు చేయగానే ఈడీ నోటీసు ఇచ్చింది.. దీని వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని పేర్కొన్నారు. బేషరతుగా వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లక్షన్నర కోట్లు అప్పులు చేసి కొంత మంత్రులు దోచుకుని, ఢిల్లీకి కప్పం కట్టారని కేఏ పాల్ ఆరోపించారు. త్వరలో రైతులకు ప్రభుత్వం చేసింది నష్టాన్ని ఇంటింటికి తీసుకెళ్తామని తెలిపారు. ఇతర పార్టీల వారు ఏమైనా నగదు, గిఫ్ట్ లు ఇస్తే తీసుకోండి ఓటు మాత్రం తమ పార్టీకే వేయండని కేఏ పాల్ కోరారు. ప్రజాశాంతి పార్టీ బడుగు, బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని కేఏ పాల్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఊడిపోయే ముక్కు లాంటి పదవి ఎప్పుడు ఊడిపోతుందో తెలియదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి తానంటే చాలా ఇష్టమని.. ఆయనను ఐదు సార్లు కలిశానని చెప్పారు. సీఎంగా రేవంత్ రెడ్డి లక్ష కోట్లు అప్పు చేశాడు.. ఇంకో లక్ష కోట్లు అప్పు చేస్తాడని అన్నారు. తాను అధికారంలోకి వస్తే లక్ష కోట్లు తీసుకుని వస్తానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ వ్యవస్థను పాడు చేయడానికి చంద్రబాబు తీసుకుని వచ్చాడు.. వర్గీకరణ కోసం మాలలు, మాదిగలు కొట్టుకుంటున్నారని కేఏ పాల్ తెలిపారు.







# వైభవంగా సిఎంఆర్ పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు

- చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న మాజీ మంత్రి మల్లారెడ్డి
- సిల్వర్ జూబ్లీ వేడుకలను ప్రారంబి .స్తున్న వీరేంద్రనాథ్, గోపాల్ రెడ్డి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 04:**

విద్యార్థి దశ నుండే ఉన్నత ఆశయాలు అలవర్చుకొని, ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు సాధించిపెట్టాలని సిఎంఆర్ హై స్కూల్, మరియు ఇంటర్నేషనల్ విద్యాలయాల వ్యవస్థాపకులు, మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. బోయిన్ పల్లి లోని సిఎంఆర్ పాఠశాల 25సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకలను ఎన్చాంటె పేరిట అంగరంగ వైభవంగా నిర్వహించారు. విజ్ఞానం, విలువలు సమాజ భావాన్ని పెంపొందించడంలో 25సంవత్సరాల జ్ఞాపకార్థం అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలతో 2రోజుల పాటు సిఎంఆర్ హై స్కూల్ పాఠశాల మరియు ఇంటర్నేషనల్ స్కూల్ వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రితోపాటు, ప్రముఖ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, డాక్టర్ యండమూరి వీరేంద్రనాథ్, సిఎంఆర్ విద్యాలయాల అధినేత సిహెచ్ గోపాల్ రెడ్డి లు ముఖ్య అతిధులుగా హజరై సిల్వర్ జూబ్లీ వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకలు పురస్కరించుకొని పాఠశాలలలో చదువుకున్న మొదటి బ్యాచ్ నుండి ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరినీ సత్కరించి సంస్థ యొక్క మూలాలకు నివాళులర్పించారు. పాఠశాలలో విద్యనభ్యసించి దేశంలోనే వివిధ రంగాలలో అత్యంత స్థానాలలో నిలిచిన వారిని యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల వృత్తాంతాలను పంచుకుంటు, వారి భవిష్యత్ విజయానికి పునాది వేసిన పరివర్తన ప్రయాణం గురించి గుర్తుచేసుకుంటు ఆనందకరమైన వాతావరణంలో గడిపారు. అనంతరం వివిధ క్రీడలలో,విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యాక్రమాలు అతిధులను అందరిని విశేషంగా అలరించాయి. ముఖ్యంగా వేడుకలలో ఉత్తేజకరమైన స్వాగత నృత్యమైన పుష్పా బ్లాజ నృత్యంతో ప్రారంభించడంతో, బోయినపల్లి సీతారాంపురం, మల్లారెడ్డి గార్డెన్ ప్రాంతంలో ఉత్కంఠభరితమైన ఆహ్లాద వాతావరణం నెలకొంది. పాఠశాలలో ఏర్పాటుచేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు బహుమతి ప్రధాన ఉత్సవాల వలన బోయినపల్లి ప్రాంతం అంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ విద్యాలయాల బోర్డు డైరెక్టర్ లు, పాఠశాల డైరెక్టర్ ఎస్.కె రెడ్డి, ప్రిన్సిపల్ నాగేశ్వరి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# అమ్మాయిలను వేధిస్తే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 04**

మహబూబాబాద్ టౌన్ పరిధి గౌరవ మహబూబాబాద్ ఎస్పీ శ్రీ సుధీర్ రామనాథ్ కేకన్ సార్ ఆదేశానుసరంగా ఫాతిమా హై స్కూల్ మహబూబాబాద్ నందు షీ టీం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ అవగాహన కార్యక్రమం నందు సునంద అవగాహన కార్యక్రమంలో నూతన క్రిమినల్ చట్టాలు షీ టీం యొక్క విధులు పనితీరు భరోసా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి వివరిస్తూ విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని, అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటు వంటి లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100 సేవలను వినియోగించుకోవాలని, లేదా షీ టీమ్ నెంబరు సంప్రదించాలని. ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి %ు–ాూఖీజు ాూూ ( ఞతీుజవశ్రీ ూఖటవ%) ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని, ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలని తెలియపర్చనైనది. షీ టీం ను సంప్రదించడానికివిధానాన్ని ఉపయోగించుకోవాలని, అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది. ఇంకా మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 500మంది విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. భరోసా యొక్క విధులు వాటి యొక్క పనితీరు గుడ్ టచ్ బ్యాచ్ ఫోక్సో చట్టాల గురించి భరోసా కోఆర్డినేటర్ జోష్ణ వివరించారు. మానవ అక్రమ రవాణా గురించి ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఫాతిమా హై స్కూల్ ప్రిన్సిపాల్ : కె. ఆరోగ్య మేరీ ఫాతిమా అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది రోహిణి రమేష్, భరోసా స్టాప్ రేణుక పాల్గొన్నారు.



# తెలంగాణ గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తులకు ఆహ్వానం

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)–జనవరి 4:**

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీ, జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు అడ్మిషన్ల కోరుతూ దరఖాస్తు స్వీకరణను జరుగుతుందని అచ్చంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగినది. 2024 –25 వ సంవత్సరంలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు 5వ తరగతి ప్రవేశ పరీక్ష రాయుటకు అర్హులు అదేవిధంగా 6 7 8 9 తరగతుల్లో ఉన్న బ్యాక్ లాక్ సీట్లకోసం దరఖాస్తు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేస్తూ ఈ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలకు సంబంధించిన దరఖాస్తు కోసం మీ దగ్గరలో ఉన్న గురుకులాలలో సాయంత్రము నాలుగు గంటల తరువాత హెల్ప్ డెస్కను సాంప్రదించవచ్చు అని తెలియజేశారు. దరఖాస్తు దరఖాస్తు చివరి తేదీ 01 ఫిబ్రవరి 2025, దరఖాస్తు చేయవలసిన వెబ్సైట్ %స్త్రఎవ్. ఎస్త్రస్త్ర. స్త్రశీజ. అఅ% అదేవిధంగా దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన సర్టిఫికెట్ 1) కులం సర్టిఫికెట్ 2) ఆదయ సర్టిఫికెట్ 3) బర్త్ సర్టిఫికెట్ 4) పాస్ పోర్ట్ సైజ్ ఫోటో 5) ఆధార్ కార్డ్ 6) బోనఫైడ్ అదేవిధంగా వంద రూపాయలు ఫీజు నా చెల్లించి ఉంటుందని తెలియజేశారు.

# ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా సమృద్ధి ఎగ్జిబిషన్

**- కంటోన్మెంట్ ప్రాంతంలో ఇలాంటి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం - బోర్డు మాజీ ఉపాధ్యక్షులు బానుక నర్మద మల్లికార్జున్**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 04:**

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో సమృద్ధి ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు భానుక నర్మద మల్లికార్జున్ హాజరై ప్రారంభించారు. అమృత్ కుమార్ జైన్, నిర్వాహకులు రిటాసురన్, చందన్ కోటారిలలో కలసి, భానుక నర్మద మల్లికార్జున్ మొదటగా రూబెన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భానుక నర్మద మల్లికార్జున్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ ప్రాంతంలో ఇలాంటి ఎగ్జిబిషన్ నిర్వహించడం అభినందనీయమని, చేనేత హస్త కళల స్టాల్స్, ఆయుర్వేద స్టాల్స్, క్లాత్ ఎంపోరియం స్టాల్స్, చిన్నపిల్లలకు, పెద్దవాళ్లకు సంబంధించిన స్టాల్స్, ఎంతో ఆకట్టుకుంటున్నాయని, రాబోయే రోజుల్లో ఇలాంటి స్వయం ఉపాధి స్టాల్స్ నిర్వాహనకు పూర్తి సహాయ సహకారం అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ నిర్వాహకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# పుట్టినరోజు సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం

- సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ఉన్న తృప్తి మరి దేనిలో లేదు..
- ప్రతి ఒక్కరు సేవ స్ఫూర్తిని అలవర్చుకోవాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డి

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 04**

మండల పరిధిలో చర్లపాలెం గ్రామానికి చెందిన అమెరికాలో నివాసం ఉంటున్న ఎన్ఆర్ఐ ప్రముఖ వైద్య నిపుణులు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సుమారు ముప్పై సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్న వారికి చేయూత నందిస్తూ వృత్తిరీత్యా వైద్యులు కావడం వల్ల ఎంతోమందికి వైద్య సహాయం అందించి ఈ ప్రాంత ప్రజల మన్ననలను పొందుతున్న వారి జన్మదినం శనివారం కావడంతో అభిమానుల కోలాహలం,పార్టీ శ్రేణుల ఆనందోత్సవాలు వెల్లివిరిసాయి. ఈ సందర్భంగా తొర్రూర్ పట్టణ రెండవ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తూనం శ్రవణ్ కుమార్ ల ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతి భవనంలో భారీ కేక్ కటింగ్ మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమాండ్ల యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టినరోజు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని,సేవా కార్యక్రమాలు నిర్వహించి పుట్టినరోజు ప్రత్యేకత చాటుకోవాలన్నారు. ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని,ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం మానవత్వం, దైవత్వమని తెలిపారు. అన్నదానం సాటి మనిషి కడుపు నింపుతుందని, మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన శ్రావణ్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి,ఝాన్సీ రాజేందర్ రెడ్డి కూతురు అల్లుడు స్వప్న మాన్, అమిత్ మాన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్,మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,కౌన్సిలర్లు నర్కూటి గజానంద్,కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, మెరుగు మల్లేశం గౌడ్, నరేందర్ రెడ్డి, ధరావత్ సోమన్న, నర్సయ్య, ధర్మారపు మహేందర్,ప్రసాద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, వెన్నెం సోమిరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్,రాయపల్లి రాజు, తండా రవి, మనోహర్, రాజేష్ యాదవ్, పెద్ది ప్రవీణ్ గౌడ్, చంటి, గిరిధర్, రాంబాబు, మహేందర్, అన్వేష్, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి

**- ఎన్నికల ఇంచార్జి కాటిపల్లి రవీందర్ రెడ్డి**

**నేటి ఫోకస్ న్యూస్, మల్కాజ్గిరి:**

బిజెపి పార్టీ నేరేడ్మెట్ డివిజన్ ఎన్నికల ఇంచార్జి కాటిపల్లి రవీందర్ రెడ్డి అధ్యక్షతన , డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ బాబు, కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రసన్న బిజెపి సీనియర్ నాయకుల సమక్షంలో నేరేడ్మెట్ డివిజన్ లో జీకే ఫంక్షన్ హాల్ నందు బిజెపి డివిజన్ అధ్యక్షుని పదవికై 8 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.. అధ్యక్ష ఎన్నిక నిమిత్తం బూత్ కమిటీ అధ్యక్షులు మరియు శక్తి కేంద్ర కమిటీ అధ్యక్షులను విడి విడిగా సంప్రదించి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం జరిగింది.. ఇందులో కొందరు తప్పుకోగా 3 మగవారు,1 మహిళా మిగిలారు. వీరిలో 2 పేర్లు బలంగా పరిగినిలోకి వచ్చాయి. ఐతే అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ నిమిత్తం ఈ రిపోర్ట్ ను బీజేపీ పార్టీ అధిష్టానంకి పంపడం జరుగుతుందని కాటిపల్లి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.

# జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌లో తృతీయ స్థానం

**(నేటి ఫోకస్ న్యూస్) మెదక్ ప్రతినిధి దయాందర్ రెడ్డి/ జనవరి 4:**

సోషల్ ఫోరం నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో ఇంగ్లీష్ మీడియంలో తృతీయ బహుమతి పొందిన ఎం జె పి మెదక్ బాయ్స్ హవేలీ ఘనపూర్ గురుకుల విద్యార్థి సంజయ్ రామస్వామి. అభినందించిన ప్రిన్సిపాల్ సృజన, ఏటీపీ నాగరాజు, డిప్యూటీ వార్డెన్ శ్రీను, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుడు ఉదయ్ కిరణ్ మరియు పాఠశాల బృందం తృతీయ స్థానం పొందిన విద్యార్థిని అభినందించారు.